ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.06.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు.

2. తమ సమస్యలు పరిష్కరించాలంటూ రెండు రోజులుగా ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు సమ్మెను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

3. డిల్లీ లో త్వరలో తెలంగాణా కోసం కొత్త భవన నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి చెప్పారు.

4.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు అవగాహనా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

LS SPEAKER

బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కె. సురేష్ పోటీకి నిలబడగా ప్రతిపక్షాలు సభలో ఓటింగ్ కోసం ఒత్తిడి చేయకపోవడంతో ఓంబిర్లా మూజువాణీ ఓటుతో స్పీకర్ గా తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిర్లాను అభినందిస్తూ స్పీకర్ ఆసనం వేదిక వద్దకు తీసుకెళ్లారు. అంతకుముందు , ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు , ప్రధానమంత్రి నరేంద్రమోదీ , ఇతర 12 మంది NDA పక్ష నాయకులు ఓంబిర్లాను స్పీకర్‌గా ఎన్నుకునే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిపక్షం వైపు నుండి , శివసేన నాయకుడు అరవింద్ సావంత్ , ఎన్‌సిపికి చెందిన సుప్రియా సూలే , ఎస్‌పికి చెందిన ఆనంద్ భదౌరియా సురేష్‌కు

అనుకూలంగా ప్రతిపాదన ప్రవేశపెట్టారు. ఓంబిర్లాకు అభినందనలు తెలిపిన ప్రధానమంత్రి ,
రెండవసారి తిరిగి ఎన్నిక కావడం ద్వారా ఆయన ఈనాడు చరిత్ర సృష్టించారని అన్నారు.
సభలో వచ్చే ఐదేళ్లలో ఆయన మార్గదర్శకత్వం కోసం తాము ఎదురుచూస్తున్నామని
పేర్కొన్నారు.

NSD

JUNIOR DOCTORS STRIKE

తమ సమస్యలు పరిష్కరించాలంటూ రెండు ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు సమ్మెను
తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. డీఎంఈ , ఆరోగ్యశాఖ అధికారులతో నిన్న
అర్ధరాత్రి వరకు జరిపిన చర్చలు కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సమ్మెను విరమిస్తున్నట్లు
ప్రకటించారు. అయితే ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవన ఏర్పాటుపై మాత్రం ప్రభుత్వం
స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో అక్కడ సమ్మె కొనసాగిస్తున్నట్లు జూనియర్ డాక్టర్లు
చెప్పారు. ఒక వేళ ప్రభుత్వం జీవోలు విడుదల చేయకపోతే రేపు తిరిగి సమ్మె
ప్రారంభిస్తామని వారు హెచ్చరించారు. కాగా ..... జూనియర్ డాక్టర్ల డిమాండ్ల పరిష్కారానికి
ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొద్దిసేపటి క్రితం జీవో జారీ
చేసింది.

DESK

DELHI-SPTL REPRESENTATIVES:

డిల్లీ లో త్వరలో తెలంగాణా కోసం కొత్త భవన నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక
ప్రతినిధి జితేందర్ రెడ్డి చెప్పారు. ఈ ఉదయం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా
బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ , రోడ్లు
భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , మల్లు రవి , రఘురామి రెడ్డి , బలరాం
నాయక్, చామల కిరణ్ కమార్ రెడ్డి సహా పలువురు MPలు, పలువురు శాసనసభ సభ్యుల
సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , తెలంగాణ
భవన్ నిర్మాణానికి కసరత్తు ప్రారంభం అయిందన్నారు. విభజన చట్టంలో పెట్టిన అంశాల
అమలు కోసం కేంద్రంలోని అన్ని మంత్రిత్వ శాఖల పై ఒత్తిడి తెస్తామనీ , పెండింగ్ సమస్యల

పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తాననీ జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.

---MSL

KOMATI REDDY ON HIGH WAYS

రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న జాతీయ రహదారుల నిర్మాణాలతో పాటు వివిధ రహదారుల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చొరవ చూపాలని 'జాతీయ రహదారుల సంస్థ చైర్మన్ సంతోషకుమార్ యాదవ్‌ను రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. హైదరాబాద్- మన్నెగూడ మధ్య నిర్మిస్తున్న --ఎన్‌హెచ్- 163-- రోడ్డుకు ఉన్న ఎన్‌జీటీ సంబంధిత సమస్యకు సత్వర పరిష్కారాన్ని కనుగొని నాలుగు లేన్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని కోమటి రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్- విజయవాడ మధ్య ఉన్న జాతీ రహదారి నెంబర్ 65 కి సంబంధించి ఆరు వరసలుగా విస్తరణ పనులు చేపట్టాలని కూడా ఆయన కోరారు. వాహనల రద్దీతో తీవ్ర ప్రమాదాలకు కారణమవుతున్న హైదరాబాద్- కల్వకుర్తి జాతీయ రహదారి నెంబర్ 765 రోడ్డును నాలుగు వరసలుగా నిర్మించేందుకు కావాల్సిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రి సంతోష్ కుమార్ యాదవ్ ను కోరారు.

DESK

MINISTER SEETAKKA

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి 1 వెయ్యి 544 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి , పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌ను కోరారు. ఆమె నిన్న ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో 6 వేల 176 గ్రామపంచాయతీలకు భవనాలు లేవని సీతక్క తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక భవనాల్లో నడుస్తున్నందున సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు

మంత్రి  తెలిపారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద ఈ భవనాల నిర్మాణానికి నిధులివ్వాలని మంత్రి  కోరారు.

DESK

KALESWARAM COMMISSION

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ముందు విచారణకు హాజరైన వారికి అఫిడవిట్ల దాఖలుకు ఇచ్చిన గడువు రేపటితో ముగుస్తుంది. ఇంజనీర్లు/నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ ఇప్పటికే విచారించింది. ఈ విచారణ క్రమంలో చెప్పిన అంశాలే అఫిడవిట్ల రూపంలో అందించాలని కమిషన్ ఇదివరకే స్పష్టం చేసింది. వాటిని దాఖలు చేయడానికి రేపటితో గడువు ముగుస్తుంది. అఫిడవిట్లు అందాక వాటిలోని సారాంశాలను పరిశీలించిన తర్వాత నోటీసులపై కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు.

DESK

KRMNR NEW LAWS VOICE BYTE

భారత న్యాయ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చి బాధితులకు న్యాయం చేయడంతో పాటు నిందితులు తప్పించుకోకుండా శిక్ష విధించే విధంగా నూతన చట్టాలు ఉన్నాయి అని కరీంనగర్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్ ఎస్ కృష్ణార్జున చారి తెలిపారు. కరీంనగర్ లో అయన మా ఆకాశవాణి ప్రతినిధి సంపత్ కుమార్ తో మాట్లాడుతూ .... కేంద్ర ప్రభుత్వం ,భారత న్యాయ వ్యవస్థ తీసుకు వచ్చిన మూడు కొత్త చట్టాలు రానున్న రోజులల్లో బాధితులకు సత్వర న్యాయం చేకురుస్తాయని తెలిపారు.

1) ఎస్ కృష్ణార్జున చారి ................................................ బైట్

( చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్, కరీంనగర్ )

NEW CRIMINAL LAWS

వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి అమలులోకి రానున్న కొత్త నేర విచారణ చట్టాలను సమర్ధవంతంగా అమలు జరిగితే విచారణ ప్రక్రియలు సులభతరం అవుతాయనీ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ E రాములు అభిప్రాయపడ్డారు. కొత్త చట్టాలలో ఎలక్ట్రానిక్ ప్రక్రియలకు ప్రాధాన్యత లభించిందనీ, దీనివల్ల కేసుల విచారణ వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.

(Sound Byte-Byte E రాములు)

-------MSL

DRUGS VYATHIREKA DINOTSAVAM LEAD

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు అవగాహనా కార్యక్రమాలు జరుగుతున్నాయి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన అవసారాన్ని ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరాన్నీ పలు కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో పలు కార్యక్రమాలూ, సదస్సులు, సమావేశాలూ జరుగుతున్నాయి.

----MSL

ADD DRUGS DAY KMM

యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మంలో పోలీస్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర , ఎస్పీ జానకి ధరవత్ సూచించారు. మహబూబ్ నగర్ లో ఈరోజు ఉదయం మాదక ద్రవ్యాల వినియోగంపై నిర్వహించిన అవగాహనా ర్యాలీని జిల్లా ఎస్పీ , కలెక్టర్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈరోజు నిర్మల్ లో విద్యార్థులతో కలిసి

పోలీసు శాఖ ర్యాలీ నిర్వహించింది. వనపర్తి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతిఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మాదక ద్రవ్యాలను సమాజంలో నుండి నిర్మూలించుటకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు , పోలీస్ సూపరింటెండ్ అశోక్ కుమార్ అన్నారు. ఈరోజు జగిత్యాల పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని మహబూబాబాద్ జిల్లా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మైస శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్యర్వంలో ఈరోజు మహబూబాబాద్ లో ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెడు వ్యసనాలను తరమికొట్టి , మంచి అలవాట్లు చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, మంచిర్యాలలో నిర్వహించిన అవగాహనా ర్యాలీని ఆయన ఈ ఉదయం ప్రారంభించారు. సూర్యాపేట జిల్లా కోదాడలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ మామునూరు నుండి ఆర్టీవో కార్యాలయం వద్ద గల జ్యోతి భా పూలే తెలంగాణ బిసి బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. నల్గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కలిసికట్టుగా కదిలి రావాలనీ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి , జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ పిలుపునిచ్చారు . మాదకద్రవ్య రహిత సమాజం తయారు చేయాలని ఆసిఫాబాద్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎంవి రమేష్ అన్నారు.

PTC KMM, STRINGER MBNR, PTC NRML, PTC WNP, PTC JGL, PTC MHBD, PTC MNCL, PTC SDPT, PTC SRPT, PTC WGL, PTC NLG, PTC ASFBD